# అడల్ట్స్ ఓన్లీ కథ




## పలుకే శృంగారమాయె...రా...!

ముచ్చర్ల రజనీ శకుంతల

''ఏయ్... అపర్ణా ఏం చేస్తున్నావు?'' ఉలిక్కి పడి అడిగాడు ఆర్య.

''ముద్దొస్తున్నావురా బుద్దూ'' అంది అతని జుట్టును చెరిపేస్తూ. మునివేళ్లపై నుంచుని అతని పెదవులు అందుకునే ప్రయత్నం చేస్తూ.

''ఇప్పుడు... ఆఫీసుకెళ్ళేటైంలో 'ఐస్' చేయకు కరిగిపోతాను''

అటు చూస్తే ఆఫీసు - ఇటు చూస్తే సింగిల్ పీసు నైటీలో వైఫ్.. పెద్ద డైలమాలోనే పడిపోయేడు ఆర్య.

''ఏయ్.. అపర్ణా! మళ్ళీ ఏం చేస్తున్నావు?'' నైటీ పై బటన్ తీసి ఒయ్యారంగా నడుస్తోన్న భార్యని అడిగేడు.

''ర్యాబిట్ రన్..'' చెప్పింది అపర్ణ.

''అదేంటి.. క్యాట్ వాక్ గురించి విన్నాను కానీ.. ర్యాబిట్ రన్నేంటి?''

''పిల్లికన్నా కుందేలు ముద్దుగా వుంటుంది కదా.. క్యాట్ రొటీన్.. ర్యాబిట్... వెరైటీ..'' ఒక్క క్షణం మత్తుగా ఆర్యవైపు చూసి ''సెక్సీటీన్'' అంది.

''అప్పూ... శృంగారంలో పెద్దబాలశిక్ష రాసేలా వున్నావు. నాకు అవతల ఆఫీసులో జనరల్ బాడీ మీటింగ్ వుంది. అసలే అతికష్టమ్మీద ఆఫీసుకు వెళ్తున్నాను. నువ్విప్పుడిలాంటి సీన్ పెట్టావంటే... నేను మలయాళీ సినిమా చూడాల్సి వుంటుంది''

''నేనిక్కడ ఫిజికల్ బాడీ మీటింగ్ పెట్టానుగా..''

''అదేంటి?''

''ఆఫీసులో పెట్టేది జనరల్ బాడీ మీటింగ్. నేను పెట్టేది..'' అంటూ ఓసారి తన అందమైన ఫిజిక్ వైపు చూసుకుంటూ... ''ఫిజికల్ బాడీ మీటింగ్'' అంది విల్లులా తన శరీరాన్ని వంచుతూ.

ఒక్కసారి తల గట్టిగా విదిల్చాడు. మనసులో మాడిపోయిన పెసరట్టులా వుండే బాస్ మొహాన్ని గుర్తు పెట్టుకున్నాడు.

సంక్రాంతి శుభాకాంక్షలతో..




**KARNATAKA SOAPS & DETERGENTS LIMITED**
(A Govt.of Karnataka Undertaking)
Branch Office: 408, Jade Arcades, Mahatma Gandhi Road, Near Paradise, Secunderabad-500 003,
Tel: Off: 2789 7676, Fax: 2789 3232, E-Mail:ksdlhyd@ eth.net


''అయ్యో ఆర్యా...నువ్వు పనిచేయడానికి ఆఫీసుకు వస్తున్నావా? భార్యను ఇంటర్నెట్‌లో చూసుకోవడానికి వస్తున్నావా?'' అంటూ సీరియస్‌గా తిట్టే బాస్ ఫేస్ గుర్తుకు తెచ్చుకున్నాడు. వెంటనే తల విదిల్చి..బ్రీఫ్‌కేసు అందుకొని భార్యను 'అతికష్టమ్మీద' విదుల్చుకొని ఆఫీసుకు బయల్దేరాడు.

★ ★ ★

మొగుడు అలా వెళ్ళిపోగానే వూళ్ళోనే వున్న బామ్మకు ఫోన్ చేసింది.

''ఒసే బామ్మా...ఆర్య నన్ను పట్టించుకోకుండా వెళ్ళిపోయాడే..''

''అనుకున్నాను. మీ తాతా ఇంతే. మూడురోజుల కార్యం పూర్తవ్వగానే మొహం చాటేయడం



మొదలుపెట్టాడు. మొగుడికి పెళ్ళాం మీద మొహం మొత్తడం మొదటిరాత్రి నుంచి మొదలవుతుందే మనవరాలా..''

''బామ్మా..నువ్విప్పుడు సినిమాకు మొదటక్షరాల సెంటిమెంట్‌లా 'ప్రాస'ల కోసం, మొదటక్షరాలు కలవడం కోసం చెబుతున్నావా...సీరియస్‌గా చెబుతున్నావా? 'మా' కాలంలోనా? మాడు పగిలి, మూడ్ పాడయి, మూకుడులో మాడిన మినపట్టులా తయారవుతుం ది'' అసంకల్పితంగా తను 'మ'కారాలతో దంచేసింది.

''అది కాదే అప్పూ..''

''బామ్మా..నువ్వూ 'అప్పూ' అనకు. ఆయనా అని, నువ్వు అనీ..నాకా పిలుపు మీద విరక్తి వచ్చేస్తుంది''

''సర్లేవే మనవరాలా..ఇంతకీ నేను చెప్పొచ్చే విషయం ఏమిటంటే..నీకు మొదటిరాత్రి చెప్పిన విషయం మరిచిపోయావా?''

''అది గుర్తుంది కనుకే..ఇవ్వాళ ట్రయ్ చేసాను. ఎంత ట్రయ్ చేసినా, పంక్చర్ పడ్డ టైర్‌లా మొహం పెట్టుకొని ఆఫీసుకు వెళ్లాడు''

మొదటి రాత్రికి ముందు బామ్మ చెప్పిన విషయం మరోసారి గుర్తొచ్చింది.

''అపర్ణా..పెళ్ళయ్యేక మొగుడు గుప్పిట్లో వుండేది మొదటి రాత్రే..ఆ తర్వాత గుప్పిట్లో నుంచి జారిపోకుండా చూసుకోవాల్సింది పెళ్ళామే..నీ మొగుడు నీ గుప్పిట్లో నుంచి జారిపోకుండా చూసుకో..మధ్య మధ్యలో టెస్టింగులు మొదలుపెట్టు. ఆఫీసుకు వెళ్ళకుండా చేయ్''

సరిగ్గా అదే థియరీని ఫాలో అయి, వెల్లకిలా పడింది అపర్ణ. మొగుడ్ని ఆఫీసుకు వెళ్ళకుండా చేయలేకపోయింది.

''ఒసే అపర్ణా..ఇదే రైట్ ఛాయిస్..యెహీ హై రైట్ ఛాయిస్..దిల్ మాంగే మోర్..మీ ఆయన రాగానే గొడవ మొదలుపెట్టేయ్''

''నువ్వన్న మాటల్లో 'గొడవ' తప్ప మరేమీ అర్థం కాలేదు. అయినా, ఎవరైనా మొగుడితో..సర్దుకుపో..బుద్ధిగా కాపురం చేసుకోమని చెబుతారు. నువ్వేంటే...? అసలు నువ్వు మా బామ్మవేనా?'' డౌట్‌గా అడిగింది అపర్ణ.

బామ్మ అంటే ఎంతో గురి అపర్ణకు. మోడ్రన్ థింకింగ్..ఫ్రెండ్లీ బిహేవియర్..చిన్నప్పట్నుంచీ బామ్మ చేసే గారం..ఇవ్వన్నీ వాళ్ళ మధ్య యింటిమసీని పెంచేయి.

''నా మాట పూర్తిగా వినవే..సంసారంలో సరిగమలు అంటే, దాంపత్యంలో గిల్లికజ్జాలు అన్న మాట. అప్పుడప్పుడు గిల్లికజ్జాలు లేకపోతే మీ ఆయనకు మనశ్శాంతి విలువా, నీ విలువా తెలిసిరావు. అప్పుడప్పుడు ఏడిపిస్తూ, ఎప్పుడూ నీ కొంగు కట్టేసుకోవాలంటే ఈ చిట్కా పాటించాల్సిందే. మీ తాతయ్యను ఎప్పుడూ ఇంటికి రాగానే పోరుతూ వుండేదాన్ని. దాంతో నా కంట్రోల్‌లోకి వచ్చేడు''

''అందుకే తొందరగా పోయాడా బామ్మా..'' అడిగింది డౌట్‌గా అపర్ణ.

''ఆయనకు రంభ, ఊర్వశి, మేనకలంటే యిష్టం..వాళ్ళ డ్యాన్సులు గట్రా చూడ్డానికి వెళ్ళాడు. భూమ్మీద వున్నప్పుడూ అంతే. పిచ్చి మారాజు. రికార్డింగ్ డ్యాన్సులంటే పడి చచ్చేవాడు. చచ్చేవరకూ అంతే...'' అటువైపు నుంచి ఫోన్‌లో మాట్లాడుతూనే కళ్ళొత్తుకుంది బామ్మ.

''సరే..సరే..గ్లిజరిన్ సీనొద్దు..నువ్వు చెప్పినట్టు చేయడానికి ట్రయ్ చేస్తాను. నన్ను ఆశీర్వదించవే'' అంది అపర్ణ.

★ ★ ★

ఆఫీసులో పని చేస్తున్నాడన్న

మాటే కానీ, ఆర్య ధ్యాసంతా అపర్ణమీదే వుంది. పైగా వచ్చేప్పుడు ఎక్స్‌పోజింగ్ కూడా చేసింది. అసలే అపర్ణ నడుం అంటే తనకు యిష్టం. కంప్యూటర్ ఆన్ చేసినా, స్క్రీన్ మీద ఫైళ్ళకు బదులు, అపర్ణ హొయలే కనిపిస్తున్నాయి.

సడన్‌గా అతనికి తాతయ్య గుర్తొచ్చాడు. బాల్చీ తన్నేసి పదేళ్ళ పైమాటే. కానీ బాల్చీ తన్నే ముందు బంగారం లాంటి మాటలు చెప్పాడు.

''ఎందుకు చెబుతున్నానో అర్థం చేసుకో. పెళ్ళాంతో గొడవ పడకు. తను రెచ్చగొట్టినా రెచ్చిపోకు. మౌనమే నీ భాష...టైపులో వుండు. ఎందుకంటే నువ్వు ఒక అక్షరం నోరు జారితే, ఆ అక్షరాలు పిల్లల్ని పెట్టి, పదాలను, వాక్యాలను నోరు జారి కక్కేస్తుంది. తర్వాత కురుక్షేత్ర సంగ్రామమే. సైలెన్స్ ఈజ్ ద మోస్ట్ పవర్‌ఫుల్ వెపన్ ఇన్ దిస్ వరల్డ్'' సామెతను కొంత క్రియేట్ చేసి చెప్పాడు.

'బహుశా తాతయ్యది ఓన్ ఎక్స్‌పీరియెన్స్ అయివుంటుంది' అనుకున్నాడు. నిన్న ఈపాటికి..తనూ, అపర్ణా..బాత్రూంలో టబ్‌లో వున్నారు. తమ తాపానికి టబ్‌లో వున్న గోరువెచ్చని నీళ్లు పొగలుకక్కలేదూ...అలా అనుకోగానే బాడీలో హీటర్ పనిచేయడం మొదలుపెట్టినట్టు ఫీలయ్యాడు. మరోసారి తాతయ్య మాటలు మననం చేసుకుంటూ ఎప్పుడు ఆఫీసుకు గంట కొడతారా..అని ఎదుర్చూడసాగేడు.

★ ★ ★

సాయంత్రం...రాత్రిని ఆహ్వానించి వెళ్ళిపోతోంది.

''అప్పూ...అప్పూ...డాళింగ్ నేనొచ్చేసా..'' అంటూ పదహారు మూరల మల్లెలు భార్య కట్టిచ్చిన క్యారేజ్‌లో సర్ది మరీ తెచ్చాడు.

అపర్ణ మూతి బిగించి వుంది. వెనకనుంచి ప్రొవొకేటింగ్‌గా వుంది... ముందు నుంచి మత్తెక్కించేలా వుంది. సైడ్ యాంగిల్‌లో సెక్సీగా వుంది. టోటల్‌గా తనకు పిచ్చెక్కించేలా వుంది రొమాంటిక్ లుక్స్‌తో.

''ఏమిటీ...స్టెనో స్టెల్లా పూలు పెట్టుకోదా..? పదహారు మూరలు తెచ్చారు. ఆఫీసులో ఆడవాళ్ళందరికీ నాతో కలిపి తెచ్చారా?'' అడిగింది అపర్ణ.

''పాపం శమించుగాక..'' చెవులు మూసుకొని మనసులో అనుకున్నాడు తాతయ్య గుర్తొచ్చి.

''అడిగేది నేనే..మాట్లాడరేంటి'' మొగుడి గుండెల మీద వాసన చూస్తూ అంది.

'అప్పూడాళింగ్..నీకిది న్యాయం కాదన్నట్టు' చూసేడు ఆర్య.

''నేను పిచ్చిమొద్దులా కనిపిస్తున్నానా?'' అడిగింది కోపంగా.

'కాదు అంటే మరెలా కనిపిస్తున్నానని నిలదీస్తుంది. అవునంటే తన పని అయిపోతుంది. తాతయ్య చెప్పినట్టు సైలెన్సే బెటర్..'

★ ★ ★

బామ్మ హితోపదేశాన్ని అనుసరించి గిల్లికజ్జాలు కొనసాగిస్తూనే వుంది అపర్ణ.

తాతయ్య మాటలు గుర్తొచ్చి ఒక మాటా పలుకూ కూడా బయటకు వదలకుండా...మౌనంగా వుండి అపర్ణను తన దారిలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు ఆర్య.

టైం చూస్తే ఏడు దాటింది. ఎనిమిది దాటింది. తొమ్మిది దాటుతోంది. ఇద్దరూ ఇద్దరే.

అపర్ణ గిల్లికజ్జాలు ఆపదు..ఆర్య నోరు విప్పడు. ఇద్దరికీ టెన్షనే.

తను కాంప్రమైజ్ అయిపోతే, మొగుడు దారిలోకి రాడేమోనని అపర్ణ భయం.

తను నోరు విప్పి మాట్లాడితే ఏదెటు పోయి, తమ బెడ్‌లు దూరమవుతాయేమోనని ఆర్య దిగులు.

పది దాటింది. పదకొండు వచ్చింది. పన్నెండుకు చికాకేసింది. చివరాఖరికి కోపంగా, అంత చలిలోనూ ఏసి ఆన్ చేసి, స్పీడు పెంచింది అపర్ణ రిమోట్‌తో.

ఆర్య మరింత రెచ్చిపోయి, చలికాలంలో ఏసికి తోడు ఫ్యాన్ ఆన్ చేసి స్పీడు పెంచేసాడు. రెండు, మూడు, నాలుగు, ఐదుకు సెటిలయ్యాడు.

చలికాలం..

ఏసి, ఫుల్ స్పీడులో ఫ్యాను..మంచి యవ్వనం..కోరికల రాత్రి..మల్లెపూల పరిమళం..కోరికల కొలిమి..కాంక్షల చెలిమి..

వణుకుతూ ఆర్య దగ్గరికి వచ్చి వాటేసుకుంది అపర్ణ.

వణుకు తాపం చినుకైంది. తాపం తపనల కుంభవృష్టిగా మారింది.

అప్పటివరకూ మౌనంగా వున్న ఆర్యకు ఇక సాధ్యపడలేదు. ''అపర్ణా! ఐ లవ్యూనే..''

గిల్లికజ్జాలతో అలిసిపోయిన అపర్ణా ''ఐ టూరా'' అంది.

మనసులోని ప్రేమ, కళ్ళలో కాంక్షా..గుండెలోని తపన..తనువులోని తాపం..అన్నీ అస్త్రశస్త్రాలే అయ్యాయి.

అతనికి టైం తెలియడం లేదు. ఆమెకు ఆర్య తప్ప మరేమీ కనిపించడం లేదు.


★ ★ ★

''ఇదంతా మా ముసలి బామ్మ వల్లే వచ్చింది. మీతో గిల్లికజ్జాలు పెట్టుకుంటే, కంట్రోల్‌లో వుంటారని చెప్పింది. రేపే యింటికి వెళ్ళి ఓ దులుపు దులిపేసి వస్తా..నా మొగుడ్ని నేను బాధ పెట్టేలా చేసింది'' కచ్చగా అంది అపర్ణ.

''చచ్చి స్వర్గానికి వెళ్ళాడో, నరకంలో దాగుడు మూతలు ఆడుతున్నాడో..పెళ్ళాం ఏమన్నా నోరు విప్పకురా..విప్పితే చచ్చావే.. అని బాల్చీ తన్నే ముందు చెప్పాడు మా తాత. అనవసరంగా నా పెళ్ళాన్ని బాధ పెట్టాను. సారీనే...'' తెగ ఫీలై అన్నాడు ఆర్య.

## పవర్‌ఫుల్ అమీషా!

**'నేను నటించే సినిమాల గురించి అంచనాలు ఎక్కువగానే ఉంటాయి. ఎందుకంటే నా పాత్రలు అన్నీ వేటికవి డిఫరెంట్‌గా ఉంటాయి. నా అభిమానులకి నచ్చే విధంగా ఉంటాయి. ఎలాన్, ది రైజింగ్ చిత్రాలు చూస్తే ఈ సంగతి మీకే తెలుస్తుంది' అంటోంది అమీషా.**



''గిల్లికజ్జాలు వద్దు. మాట్లాడకపోవడాలూ వద్దు. మనమిద్దరం హాయిగా వుంటే అదే ముద్దు..'' అంది అపర్ణ.

''వాహ్...క్యా బాత్ హై'' అన్నాడు ఈలవేసి ఆర్య.

గిల్లికజ్జాలు మొగుడూ పెళ్ళాల మధ్య మత్తెక్కించే పరిమళద్రవ్యాల్లా వుండాలి. మొగుడూ పెళ్ళాల మధ్య మౌనమెప్పుడూ..మనసులు ఊసులాడుకునేలా, తనువులు మాట్లాడుకునేలా..అందమైన నిశ్శబ్ద నేపథ్యంలా వుండాలి..అప్పుడు పలుకే శృంగారమై...తనువులు ధన్యమవుతాయి. ☆